


# ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 3-10-2026 | సంపుటి - 31 | సంచిక - 131 | రూ : 4 | పేజీలు: 8




## గాడ్సే భావజాలాన్ని
# ప్రజలు వ్యతిరేకించాలి

- **ఎల్బీ స్టేడియంలో.. మహాత్ముడి జయంత్యుత్సవంలో భట్టి పిలుపు**

హైదరాబాద్ : 'గాంధీ, నెహ్రూలు కలిసి వివిధ రంగాలకు వేసిన పునాదులపైనే నేడు దేశం ముందుకుపోతోంది. దురదృష్టవశాత్తు నేడు కొందరు గాడ్సే విధానాలే నిజమంటున్నారు. గాడ్సే భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలను ప్రజలు వ్యతిరేకించాలి' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, పీసీసీ సంయుక్తంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి జ్యోతి వెలిగించి భట్టి విక్రమార్క వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..'సత్యాగ్రహంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహావ్యక్తి గాంధీజీ. హరిజనోద్ధరణ, హిందూముస్లిం భాయీభాయీ అంటూ అందర్నీ దేశ స్వాతంత్ర్యోద్యమంలోకలుపుకొనిపోయారు. అల్లకల్లోలంగా ఉన్న ఏ దేశానికైనా గాంధీయిజమే శరణ్యం' అని పేర్కొన్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'గాంధీ మార్గమే దేశానికి శ్రీరామరక్ష' అని అన్నారు.

తరువాయి 2లో

## డిసెంబరు 9న
# సెంట్రలైజ్డ్ కిచెన్ల ప్రారంభం

**సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి**



- **రెండింటి నిర్మాణానికి రూ.9.17 కోట్ల విరాళం అందజేసిన రెండు సంస్థలు**

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం పథకం అమలుచేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా ప్రకటించారు. కిచెన్ల నిర్మాణ పనులను నవంబరు నెలాఖరులోపు పూర్తయ్యేలా చూడాలని, అన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్‌లో కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ రూ.5.17 కోట్లు, వికారాబాద్‌లో కిచెన్ నిర్మాణానికి చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ రూ.4 కోట్ల విరాళాన్ని ప్రకటించాయి. ఈ మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆ సంస్థల ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో హరే కృష్ణ ఫౌండేషన్‌తో

తరువాయి 2లో



## హెచ్-1బీ వీసాల రద్దుకు
# జేడీ వాన్స్ డిమాండ్

- కంపెనీలు తక్కువ జీతాలకు విదేశీయులను నియమించు కుంటున్నాయని ఆరోపణ
- ఇదిఅమెరికన్లఉద్యోగాలునాశనంచేయడమేనని వ్యాఖ్య
- భారతీయ నిపుణులు ఎక్కువగా ఆధారపడే ఈ విధానంపై ఆందోళన
- వాన్స్ వ్యాఖ్యలకు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ బహిరంగ మద్దతు

2లో

## ఉక్రెయిన్ సంక్షోభం
# మోదీపై పుతిన్ ప్రశంసలు

- **యుద్ధం ముగించాలని మోదీ సూచిస్తున్నారన్న పుతిన్**
- **ప్రతి భేటీలో అంశాన్ని ప్రస్తావిస్తున్నారని వెల్లడి**
- **ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మోదీ వైఖరి తటస్థమన్న పుతిన్**
- **చర్చలు, దౌత్యానికే మోదీ ప్రాధాన్యమిస్తున్నారని వ్యాఖ్య**




ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. మోదీకి పరస్పర అంగీకారంతో సమస్య పరిష్కరించేలా చాలా మంచి ఆలోచనలు ఉన్నాయని చెప్పారు. భారత్, రష్యా మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ.. ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని మోదీ ప్రతిసారి తనతో ప్రస్తావిస్తారని పుతిన్ తెలిపారు. మాస్కోలో గురువారం

తరువాయి 2లో

## నన్ను ఆంధ్రా బిడ్డగా
# భావించండి..

- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌తో రైతులను సీఈఓలుగా మారుస్తామన్న అనంత్
- ఏపీలో రూ.1 లక్ష కోట్లతో సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న రిలయన్స్
- ఏఐ, డ్రోన్ల టెక్నాలజీతో రైతులకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడి
- అనంత్ ప్రసంగానికి మంత్రముగ్ధులైన నేతలు
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న సీఎం చంద్రబాబు

2లో



## నానో ఎరువులతో
# సుస్థిర సేద్యం

- ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాని

నందిగామ: నానో ఎరువులతోనే సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని ఇఫ్కో చైర్మన్, గుజరాత్ మాజీ మంత్రి దిలీప్ సంఘాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలో

తరువాయి 2లో




2లో




# స్పేస్ పవర్‌గా భారత్

- ప్రపంచ స్పేస్ మిషన్ల గురించి 'ది గార్డియన్' ప్రత్యేక కథనం
- భారత్ ప్రపంచ స్పేస్ పవర్‌గా ఎదుగుతోందని విశ్లేషణ
- చంద్రయాన్-3తో కీలక విజయం సాధించిందని వ్యాఖ్య
- చంద్రయాన్-4తో శాంపిల్ రిటర్న్, 2028లో శుక్రయాన్ లక్ష్యాల ప్రస్తావన
- అంతరిక్ష సాంకేతికతతో పలు రంగాలకు ప్రయోజనమని వివరణ

2లో

## సరిహద్దులో బీఎస్ఎఫ్ కాల్పులు
# ఇద్దరు పాక్ చొరబాటుదారుల మృతి

- పంజాబ్ సరిహద్దులో ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారులు హతం
- టార్న్ టారన్ జిల్లాలో చొరబాటు యత్నాన్ని భగ్నం చేసిన బీఎస్ఎఫ్
- హెచ్చరికలు



**పట్టించుకోకపోవడంతో కాల్పులు జరిపిన దళాలు**

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారులను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఈరోజు కాల్చి చంపింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు వారు చేసిన ప్రయత్నాన్ని బీఎస్ఎఫ్ దళాలు సమర్థవంతంగా భగ్నం చేశాయి. ఈ ఘటనలో మరో చొరబాటుదారుడు పాకిస్థాన్ వైపు తిరిగి పారిపోయినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, టార్న్ టారన్ జిల్లాలోని ఖ్రా సెక్టార్ పరిధిలో ఉన్న రాజోకే బోర్డర్ అవుట్‌పోస్ట్ (బీఓపీ) సమీపంలో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు అనుమానా

తరువాయి 2లో

# డిసెంబరు 9న సెంట్రలైజ్డ్ కిచెన్లు ప్రారంభం

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారం పథకం అమలుచేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా ప్రకటించారు. కిచెన్ల నిర్మాణ పనులను నవంబరు నెలాఖరులోపు పూర్తయ్యేలా చూడాలని, అన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్‌లో కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ రూ.5.17 కోట్లు, వికారాబాద్‌లో కిచెన్ నిర్మాణానికి చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థ రూ.4కోట్ల విరాళాన్నిప్రకటించాయి. ఈ మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆ సంస్థల ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో హరే కృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. జున్నా సోలార్ సంస్థ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్ ల్యాబ్ ఇండియా ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్ తదితరులు విరాళాల చెక్కులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ తదితరులు పాల్గొన్నారు.

*** ఆహార అలవాట్లకు అనుగుణంగా అల్పాహారం ఉండాలి**

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, సెంట్రలైజ్డ్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులకు సూచించారు. ఆహార అలవాట్లు, వినియోగంలో ప్రాంతాల వారీగా వ్యత్యాసాలుంటాయని, అందుకు అనుగుణంగా అల్పాహారం మెనూ ఉండాలని మార్గదర్శనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల శారీరక ఎదుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు గుర్తించే ఏర్పాట్లు చేయాలని, ఆహార పదార్థాల కేలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించాలని సూచించారు.

## సరిహద్దులో బీఎస్ఎఫ్ కాల్పులు
# ఇద్దరు పాక్ చొరబాటుదారుల మృతి

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇద్దరు పాకిస్థానీ చొరబాటుదారులను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఈరోజు కాల్చి చంపింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు వారు చేసిన ప్రయత్నాన్ని బీఎస్ఎఫ్ దళాలు సమర్థవంతంగా భగ్నం చేశాయి. ఈ ఘటనలో మరో చొరబాటుదారుడు పాకిస్థాన్ వైపు తిరిగి పారిపోయినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, టార్న్ టారన్ జిల్లాలోని ఖల్రా సెక్టార్ పరిధిలో ఉన్న రాజోకే బోర్డర్ అవుట్‌పోస్ట్ (బీఓపీ) సమీపంలో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా భారత భూభాగం వైపు వస్తుండటాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన దళాలు, ముందుకు రావొద్దని వారిని హెచ్చరించాయి. అయితే, పలుమార్లు హెచ్చరించినా వారు పట్టించుకోకుండా ముందుకు సాగడంతో బీఎస్ఎఫ్ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరణించిన వారిని ఇంకా అధికారికంగా గుర్తించలేదు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులతో కలిసి బీఎస్ఎఫ్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో సోదాలు కొనసాగుతున్నాయి.

# ఉక్రెయిన్ సంక్షోభం: మోదీపై పుతిన్ ప్రశంసలు

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. మోదీకి పరస్పర అంగీకారంతో సమస్య పరిష్కరించేలా చాలా మంచి ఆలోచనలు ఉన్నాయని చెప్పారు. భారత్, రష్యా మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ.. ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని మోదీ ప్రతిసారి తనతో ప్రస్తావిస్తారని పుతిన్ తెలిపారు. మాస్కోలో గురువారం జరిగిన వాల్దాయ్ డిస్కషన్ క్లబ్ సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదాన్ని ముగించే అంశాన్ని మోదీ ప్రతి సమావేశంలోనూ లేవనెత్తుతారని చెప్పారు. శాంతియుత పరిష్కారం కోసం మోదీకి ఆసక్తి ఉందని, సమస్యకు ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ఆయన మంచి సూచనలు ఇస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ విషయంలో మోదీ తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నారని పుతిన్ అన్నారు. అదే సమయంలో యుద్ధానికి ముగింపు రావాలన్న ఆసక్తిని స్పష్టంగా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో మోదీ చేస్తున్న ప్రయత్నాలకు రష్యా కృతజ్ఞతలు చెబుతోందని పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, పుతిన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు. ఘర్షణలకు పరిష్కారం చూపేందుకు చర్చలు, దౌత్య మార్గమే ముందుకు వెళ్లే దారి అని మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి ప్రయత్నాలకు భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. అప్పటి నుంచి మోదీ పలుమార్లు యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

# హెచ్-1బీ వీసాల రద్దుకు జేడీ వాన్స్ డిమాండ్

అమెరికాలో ఉద్యోగాలు చేయాలనుకుంటున్న వేలాది మంది భారతీయ నిపుణులకు ఆందోళన కలిగించే పరిణామం చోటుచేసుకుంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్1బీ వీసా విధానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విధానం పూర్తిగా విఫలమైందని పేర్కొన్న ఆయన, దానిని పూర్తిగా రద్దు చేయడానికి తాను మద్దతిస్తానని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అమెరికాలో పనిచేస్తున్న, పనిచేయాలని ఆశిస్తున్న భారతీయ టెక్కీలలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఎయిర్ ఫోర్స్ టూ విమానంలో ప్రముఖ వ్యాఖ్యాత జాక్ పోసోబిక్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ కంపెనీలు, అకౌంటింగ్ సంస్థలతో పాటు ఇతర యాజమాన్యాలు ఈ వీసా విధానాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అమెరికన్ ఉద్యోగుల స్థానంలో తక్కువ జీతాలకు విదేశీ కార్మికులను నియమించుకోవడానికి హెచ్ 1బీ వీసాలను ఒక సాధనంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఒక ఉదాహరణను కూడా ప్రస్తావించారు. "ఒక అమెరికన్ అకౌంటెంట్ ఏడాదికి 60,000 డాలర్ల జీతం తీసుకుంటుంటే, అతని స్థానంలో హెచ్ 1బీ వీసాపై వచ్చిన విదేశీయుడిని 45,000 డాలర్లకే నియమించుకుంటున్నారు. ఇది అమెరికన్ ఉద్యోగాలను నాశనం చేయడమే కాకుండా, అమెరికా ప్రజలను మోసం చేయడమే అవుతుంది" అని వాన్స్ వ్యాఖ్యానించారు. అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులను దేశంలోకి తీసుకురావాలనే అసలు ఉద్దేశం దెబ్బతింటోందని ఆయన అన్నారు. ఈ విధానం అమల్లో ఉన్నంత వరకు అమెరికన్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వాన్స్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఈ వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడం అసాధ్యమని భావించిన తర్వాత, గతంలో ట్రంప్ ప్రభుత్వం కొన్ని కొత్త హెచ్ 1బీ పిటిషన్లపై అధిక ఫీజులు విధించే చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. అయితే, ఈ ఫీజుల విధింపు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంది.

**భారతీయ టెక్కీలకు షాక్!**

అమెరికాలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వృత్తులలో విదేశీయులను నియమించుకోవడానికి హెచ్ 1బీ వీసాలు అనుమతిస్తాయి. ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులు ఈ వీసాలపైనే అధికంగా ఆధారపడి ఉన్నారు. ఇప్పుడు ఉపాధ్యక్షుడి స్థాయి నుంచి దీనిని రద్దు చేయాలనే వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాన్స్ వ్యాఖ్యలకు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ బహిరంగంగా మద్దతు తెలపడం ఈ అంశానికి రాజకీయ ప్రాధాన్యతను మరింత పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో హెచ్ 1బీ వీసా భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

# గాడ్సే భావజాలాన్ని ప్రజలు వ్యతిరేకించాలి

హైదరాబాద్: 'గాంధీ, నెహ్రూలు కలిసి వివిధ రంగాలకు వేసిన పునాదులపైనే నేడు దేశం ముందుకుపోతోంది. దురదృష్టవశాత్తు నేడు కొందరు గాడ్సే విధానాలే నిజమంటున్నారు. గాడ్సే భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలను ప్రజలు వ్యతిరేకించాలి' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, పీసీసీ సంయుక్తంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి జ్యోతి వెలిగించి భట్టి విక్రమార్క వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..'సత్యాగ్రహంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహావ్యక్తి గాంధీజీ. హరిజనోద్ధరణ, హిందూముస్లిం భాయీభాయీ అంటూ అందర్నీ దేశ స్వాతంత్ర్యోద్యమంలో కలుపుకొనిపోయారు. అల్లకల్లోలంగా ఉన్న ఏ దేశానికైనా గాంధీయిజమే శరణ్యం' అని పేర్కొన్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'గాంధీ మార్గమే దేశానికి శ్రీరామరక్ష' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ..గాంధీ స్ఫూర్తితో నేడు రాహుల్‌గాంధీ రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. ఈ సందర్భంగా గాంధీపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు వీహెచ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి :మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస,సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఏపీఎం అజయ్ నాయక్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గరిడేపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గాంధీజీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు సైదులు,సుజాత, అధ్యక్షురాలు వీరకుమారి,కోశాధికారి రజియా, కార్యదర్శి గంగమ్మ,అకౌంటెంట్ దుర్గ, కవిత,45 సంఘబంధం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## గురువాయిగూడెంలో
# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసా మార్గం ని ఎంచుకొని బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఘనత భారత జాతిపిత మహాత్మా గాంధీకే చెందుతుందని సర్పంచ్ బాణోత్ భిక్షం నాయక్ అన్నారు. శుక్రవారం గురువాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాలిత్య కుశ, వార్డ్ మెంబర్లు బానోతు సతీష్ నాయక్, నాగిరెడ్డి, ఉమా, పాలకుర్తి దుర్గారావు, పుట్టపర్తి రమాదేవి, బానోత్ పద్మ, గ్రామ పెద్దలు పందిరి నర్సిరెడ్డి, బొజ్జ వెంకటరమణారెడ్డి, బొజ్జ వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, పుట్టపర్తి వెంకన్న, విద్యా కమిటీ చైర్మన్ బొల్లంపల్లి లక్ష్మీ, అంగనవాడి టీచర్ వెంకటలక్ష్మి, బానోతు సునీత, గ్రామ దీపిక డాక్టర్ నాగలక్ష్మి, ఆశా వర్కర్ వన్నాపురం సరిత, గ్రామ పెద్దలు చిన్న వీరయ్య, పుట్టపర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులతో సుస్థిర సేద్యం

నందిగామ: నానో ఎరువులతోనే సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని ఇఫ్కో చైర్మన్, గుజరాత్ మాజీ మంత్రి దిలీప్ సంఘాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలో శుక్రవారం భూసార పరీక్షలు, ఎరువుల మోతాదుపై ఇఫ్కో (ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్) సంస్థ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించింది. ఆదర్శ రైతులు, సహకార సంఘాల చైర్మన్లు హాజరయ్యారు. దిలీప్‌సంఘాని మాట్లాడుతూ ''భూ పరీక్షల అనంతరం ఎరువులను తగిన మోతాదులో వాడుతూ భూసారాన్ని కాపాడుకోవచ్చు. పంటల్లో అధిక దిగుబడులూ వస్తాయి. రాష్ట్రంలో మరిన్ని భూసార పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు ఇఫ్కో తరఫున రూ.42 లక్షలు విరాళంగా ఇస్తున్నాం. నానో ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రూ.2లక్షల బీమా సౌకర్యం ఉంటుంది'' అని వివరించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ గోపి మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చినట్లుగానే రైతులకూ ఇచ్చేందుకు త్వరలో కన్హా శాంతివనంలో ఒక కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఇఫ్కోతో కలిసి పని చేసేందుకు కన్హా శాంతివనంలోని హరి యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది.



# స్పేస్ పవర్‌గా భారత్

అంతరిక్ష రంగంలో భారత్ వేగంగా దూసుకెళుతోంది. 1975లో ఆర్యభట్ట ప్రయోగంతో మొదలైన ప్రయాణం.. చంద్రయాన్3, ఆదిత్యఎల్1, గగన్‌యాన్ దిశగా సాగుతూ ఇప్పుడు భారతీయ అంతరిక్ష కేంద్రం వరకు చేరింది. ఈ క్రమంలో భారత్ ప్రపంచంలో కీలక అంతరిక్ష శక్తిగా ఎదుగుతోందని టాంజానియాకు చెందిన 'ది గార్డియన్' పత్రిక ఓ కథనంలో పేర్కొంది.

**చంద్రుడి నుంచి సూర్యుడి వరకు**

2023లో చంద్రయాన్3 విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ కావడం భారత అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటింది. ఆ తర్వాత ఆదిత్యఎల్1 ద్వారా సూర్యుడిపై పరిశోధనలు ప్రారంభించింది. స్పాడెక్స్ ప్రయోగంతో అంతరిక్షంలో రెండు వాహనాలను అనుసంధానం చేసే డాకింగ్ సామర్థ్యాన్ని ప్రదర్శించింది. 2024లో ఆమోదం పొందిన చంద్రయాన్4 మరింత క్లిష్టమైన మిషన్. చంద్రుడిపై దిగడం, అక్కడి నుంచి మట్టి నమూనాలను సేకరించడం, వాటిని తిరిగి భూమికి తీసుకురావడం దీని లక్ష్యం. ఇందుకోసం ఒకటి కంటే ఎక్కువ ప్రయోగాలు, డాకింగ్, చంద్రుడి ఉపరితలం నుంచి తిరిగి పైకి రావడం వంటి సంక్లిష్ట దశలు ఉంటాయి.

**శుక్రుడిపైనా భారత్ కన్ను**

భారత్ గ్రహాంతర పరిశోధనలను కూడా విస్తరిస్తోంది. శుక్రయాన్ మిషన్‌ను 2028 మార్చిలో ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. శుక్రుడి వాతావరణం, ఉపరితలం, భూగర్భ పరిస్థితులను ఈ మిషన్ అధ్యయనం చేయనుంది. మరోవైపు భూమికి సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిత్య ఎల్1 సూర్యుడి కార్యకలాపాలు, అంతరిక్ష వాతావరణాన్ని పరిశీలిస్తోంది.

**గగన్‌యాన్.. మరో పెద్ద అడుగు**

భారత్ అంతరిక్ష ప్రయాణంలో గగన్‌యాన్ కీలక ప్రాజెక్టుగా మారింది. మనుషులను అంతరిక్షంలోకి పంపేందుకు అవసరమైన జీవనాధార వ్యవస్థలు, అత్యవసర రక్షణ వ్యవస్థలు, పారాచూట్లు, తిరిగి భూమికి వచ్చే సాంకేతికతను భారత్ పరీక్షిస్తోంది. ముందుగా మానవరహిత ప్రయోగాల ద్వారా కీలక వ్యవస్థలను పరీక్షించి, ఆ తర్వాత వ్యోమగాములను పంపేలా దశలవారీగా ముందుకెళుతోంది.

**అంతరిక్ష కేంద్రం.. చంద్రుడిపై మనిషి**

భారతీయ అంతరిక్ష కేంద్రం తొలి మాడ్యూల్‌ను 2028లో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2035 నాటికి అంతరిక్ష కేంద్రాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలన్న ప్రణాళిక ఉంది. 2040 నాటికి భారత వ్యోమగామిని చంద్రుడిపైకి పంపే లక్ష్యాన్ని కూడా భారత్ నిర్దేశించుకుంది. ఉపగ్రహాల నుంచి వ్యోమగాములు, అంతరిక్ష కేంద్రం, అక్కడి నుంచి చంద్రుడి వరకు భారత్ ప్రణాళికలు విస్తరిస్తున్నాయని కథనం పేర్కొంది.

*** భూమిపైనా అంతరిక్ష సాంకేతికత ప్రభావం**

భారత అంతరిక్ష కార్యక్రమం ప్రయోజనాలు అంతరిక్షానికే పరిమితం కావడం లేదు. వాతావరణ అంచనాలు, వ్యవసాయం, నావిగేషన్, సమాచార వ్యవస్థలు, విపత్తుల నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణలో ఉపగ్రహాలు కీలకంగా మారాయి. వరదలు, తుపానులు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను ముందుగానే గుర్తించడంలో ఉపగ్రహ చిత్రాలు ఉపయోగపడుతున్నాయి. అడవులు, నీటి వనరులు, నగరాల విస్తరణ, కాలుష్యం, వాతావరణ మార్పులను పర్యవేక్షించడంలోనూ అంతరిక్ష డేటా ఉపయోగపడుతోంది. మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు, విద్యను అందించడంలోనూ ఈ సాంకేతికత ఉపయోగపడుతోంది. అంతరిక్ష రంగంలో అభివృద్ధి చేస్తున్న ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, కమ్యూనికేషన్, నావిగేషన్, తయారీ సాంకేతికతలు ఇతర రంగాలకూ విస్తరిస్తున్నాయి.

# ఎల్లకొండలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



వికారాబాద్,ప్రజాస్ఫూర్తి: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నవాబుపేట్ మండలంలోని ఎల్లకొండ గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ కావలి కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చించారు. వర్షపు నీటి సంరక్షణలో భాగంగా జలసిరి కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంచంద్రయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి,భైంసా: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీని చంపిన గాడ్సే వారసుల పాలన వద్దు : సీహెచ్ రాజారెడ్డి



జనగామ, ప్రజాస్ఫూర్తి : జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గా డ్సే భావజాల వారసుల పాలన దేశాని కి అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే, సీపీ ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అ న్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వ హించిన కార్యక్రమంలో రాజారెడ్డి పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు అది సాయన్న,ఆకుల శ్రీనివాస్,పట్టణ కార్య దర్శి సోప్పరి సోమయ్య,జిల్లా నాయకు లు మొటే శ్రీశైలం,చామకూర యాకూబ్,దయా నగేష్, పుప్పల ఐలయ్య, సుద ర్శనం తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ఆచరించాలి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ,ప్రజాస్ఫూర్తి : మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయా లను ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కార్యాచరణలో ఆచరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారుగాంధీ జ యంతి, లాల్‌బహదూర్ శాస్త్రి జయం తి సందర్భంగా శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమం లో కలెక్టర్ వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణ, నాలు గు రజత పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ అభినందించి స త్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, బీసీ సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.


# అక్టోబర్ 9న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి



ప్రజాస్ఫూర్తి: శ్రీరంగాపురం మండలం:బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సిరాం వర్ధంతి సందర్భంగా ఈ నెల అక్టోబర్ 9న భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయుటకు రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ మాజీ డిప్యూటీ మేయర్ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి శ్రీరంగాపూర్ సెక్టార్ అధ్యక్షులు జమ్మన్నగారి రాము ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన సమాజమంతా బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ గూడెం ఎల్లస్వామి మాజీ ఎంపీటీసీ, వనపర్తి జిల్లా కమిటీ కోశాధికారి దేవని శ్రీనివాస్, శ్రీరంగపూర్ సెక్టార్ కార్య దర్శులు భాస్కర్, భరత్, క్రాంతి కుమార్, ఆంజనేయులు, మరియు సీనియర్ నాయకులు ఆర్పి బీసన్న, రాము, రవి, ఆర్ పి మౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు చెక్... ఆదర్శ గ్రామాలుగా తీర్మానం

*** బాలల హక్కుల పరిరక్షణ పై గ్రామ సభలలో అవగాహన**



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి :బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని గరిడేపల్లి, కీతవారిగూడెం గ్రామ సభలలో తీర్మానం చేశారు.మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా గ్రామాల్లో గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, కీతవారిగూడెం గ్రామ సర్పంచ్ బొల్లేపల్లి రామనాథం గౌడ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలను బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూవో) కె. నరసింహారావు మాట్లాడుతూ.. బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. మిషన్ వాత్సల్య కార్యక్రమాలు, అనాథ బాలల సంరక్షణ, బాలల దత్తత విధానం, బాలల సమస్యలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల రక్షణ చర్యలు, బాల్య వివాహాల నివారణ తదితర , అవగాహన కల్పించారు.బాలలపై వేధింపులు జరిగినప్పుడు వెంటనే స్పందించాలని, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గ్రామ సభల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.గ్రామంలో బాల్య వివాహం జరిగే అవకాశం ఉన్నా,సమాచారం అందినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ వార్డు మెంబర్లు కుక్కునూరు సైదులు మోదాల అంజయ్య కొలిపాక వెంకన్న రావుల నాగేంద్ర మామిడి సీత మామిడి అంకమ్మ పిట్ట ధనమ్మ కాసాని మధు చిక్కుళ్ళ మట్టయ్య సూపర్‌వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శులు జానకి, నాగేశ్వరరావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధులు సాయి త్రిలోక్, వంశీ పిఎసిఎస్ సీఈవో గోపి ఏపీఎం అజయ్ ఏఎన్ఎం అంజలి, అంగన్‌వాడీ టీచర్లు సరిత శ్రీలక్ష్మి మేరమ్మ మంగమ్మ ధనమ్మ, నారాయణమ్మ, మల్లమ్మ, సైదమ్మ వివో ఏలు స్రవంతి పద్మ బిల్ కలెక్టర్లు రావుల వెంకన్న సూది రెడ్డి నర్సిరెడ్డి ఆశ వర్కర్లు ఉమా సైదమ్మ, ఉపేంద్ర అంజమ్మ, త్రిపురం అంజన్ రెడ్డి, బండ నర్సిరెడ్డి, కానుగు హుస్సేన్, గుండు సైదులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాబీర్ పాషా జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :చుంచుపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి , విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో యువ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా జన్మదిన వేడుకలను మండల పార్టీ కార్యాలయం రజిబ్ ఆలీ భవనము నందు ఘనంగా నిర్వహించారు . ముందుగా జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కు మండల కమిటీ , విద్యానగర్ కాలనీ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ తో పాటు వివిధ వార్డ్ మెంబర్ సమక్షంలో సాబీర్ పాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని , కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు . అనంతరం పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుర్గరాశి వెంకన్న , కొత్తగూడెం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనార్ధన్ , మహేష్ ,, వార్డ్ మెంబర్స్ సీనియర్ వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య , గజేల్లి కృష్ణమూర్తి , మాలోత్ శంకర్ , నాగమణి , రమాదేవి , పూర్ణ , మంగతాయారు , రజిత ,స్థానిక నాయకులు పాల్గొన్నారు .

# జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీకి ఘనంగా నివాళులు



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రామగిరి కార్యాలయం లొ గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమం లొ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు 48 వ వార్డు కార్పొరేటర్ యామ కవితా దయాకర్ జిల్లాజనరల్ సెక్రెటరీ లక్ష్మి శెట్టి శ్రీనివాస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు తేలుకుంట్ల రాజకుమారి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య రాజకీయ కమిటీ కార్యదర్శి నల్గొండ శ్రీనివాస్ అసోసియేట్ కార్యవర్గ సభ్యులు ధారా యాదగిరి తడకమళ్ళ చంద్రశేఖర్ కనగల్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త మాస్ ప్రభాకర్ రేపాల భద్రాద్రి బండారు వెంకటేశ్వర్లు వీరేళ్ళి సతీష్ గంగిశెట్టి వెంకటేశ్వర్లు చెరుకు జానయ్య బుక్క వెంకయ్య గోపికృష్ణ తళ్లం గిరి తదితర ఆర్యవైశ్య సోదరులు లు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి: నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య అధ్యక్షతన ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మహాత్మా గాంధీచిత్ర పటానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి , సర్పంచులు నరసింహ రెడ్డి గ,నర్సింలు , ఉపసర్పంచలు మల్లేశం ,నాగిరెడ్డి ,మహేందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, మండల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రసమయి వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు తిప్పర్తి శ్రీధర్ అన్నారు. మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అవినీతిని సీఎం బయటపెడుతుంటే ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని అన్నారు.దళిత స్పీకర్ పై తమ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై రసమయి ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో గడిపెల్లి వెంకన్న, పెదమాముల అంజన్న,మీసాల సురేష్,పడిశాల జాన్ విక్టర్,షాకుల అజయ్, పుచ్చకాయల మనోహర్, యా కాంబ్రం ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆహ్లాదం పంచేలా గాంధీ పార్కు సుందరీకరణ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని గాంధీ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఈ పార్కు అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోతు జ్యోతి రమేష్ నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ లు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ,గాంధీ పార్కును కేవలం పార్కుగా కాకుండా,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే అందమైన గార్డెన్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూమనపల్లి అజయ్ సారధి,నీరుటి లక్ష్మీనారాయణ, గాడిపెల్లి లావణ్య చరణ్, మహమ్మద్ రెహనా పర్వీన్ ఖలీల్,బొల్లు రాజు, అరుణ, నిమ్మల మాధవి శ్రీనివాస్, కాటా భాస్కర్, ధూపాటి స్పందన వినయ్,పుచ్చకాయల సరిత,బద్దెపూరి ఐశ్వర్య గోపీనాథ్, బానోత్ పార్వతి భాస్కర్ నాయక్, సాల్వాయి దిలీప్, బోడ రవి కుమార్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, కార్యకర్తలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యానగర్ కాలనీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ అధ్యక్షతన ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి , పాలకమండలి సమక్షంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు . అనంతరం గ్రామసభ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వివిధ వార్డ్ మెంబర్స్ , పలువురు గ్రామ పెద్దలు తో పాటు , గ్రామపంచాయతీ ఈవో కె. వెంకటేశ్వర్లు , బిల్ కలెక్టర్లు , పంచాయతీ సిబ్బంది , హెల్త్ డిపార్ట్మెంట్ , అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు , పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ బాటలో అందరూ నడవాలి

*** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : మహాత్మా గాంధీ ఆశయాలు పూర్తిగా సాధించేందుకు అందరూ వారి బాటలో నడవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న పూజ్య బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,కార్పొరేటర్ కవిత,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, స్థానిక తహసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

# ప్రతి అర్హుడినీ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేయాలి

*** బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూట్పల్లి రవికుమార్**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూట్పల్లి రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు దరఖాస్తు ప్రక్రియ పూర్తయ్యేలా పార్టీ శ్రేణులు సహకరించాలని సూచించారు. ప్రతి మండలంలో నమోదు కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, కోకన్వీనర్లు, మోర్చా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పట్టభద్రులను నేరుగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు. ప్రతి అర్హుడి ఓటు నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించి, పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్‌రావు, జన్నె మొగిలి, ఎరకల గణపతి, రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌చార్జి వేముల సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, తాటికొండ రవికిరణ్, పెండ్యాల రాజు, మండల అధ్యక్షులు, కన్వీనర్లు, కోకన్వీనర్లు, మోర్చా జిల్లా అధ్యక్షులు, పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నమల్కనూర్‌లో రిటైర్డ్ హెచ్ఎం ఇంద్రారెడ్డి మృతి...

*** భౌతికకాయానికి బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి..**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త,రిటైర్డ్ హెచ్ఎం ముప్పిడి ఇంద్రారెడ్డి ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.ఇంద్రారెడ్డి మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్యలు ఇంద్రారెడ్డి భౌతికదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ఉపాధ్యాయుడిగా,ప్రధానోపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, ఆయన మరణం విద్యా రంగానికి, గ్రామానికి తీరని లోటని కొనియాడారు.అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబారి భారతవ్వ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు గట్టు రేణుక, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# మెదక్లో కదం తొక్కిన కలం వీరులు



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం మెదక్ రాందాస్ చౌరస్తాలో డిమాండ్స్ డే నిరసన చేపట్టి, కలెక్టర్ ఎఓ యూనస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి. శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు శ్రీనివాస్ మిన్పూర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు, ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ సలహాదారులు ఫారూక్ హుస్సేన్, శ్రీధర్, హరినాథ్, గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ,సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్, నగేష్, శివ చరణ్, రాము పటేరి, ప్రకాష్, రామ కృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్, రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్, ఖయ్యూం, యూసుఫ్ అలీ, సఫ్దర్, హమీద్, రాము పటేరి, నరేందర్, నర్సింహులు, సత్యనారాయణ, బైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి, గిరి, శ్రీహరి గౌడ్, కార్తీక్, సాయి, ఆంజనేయులు గౌడ్, సుభాష్, రాఘవులు, జనార్దన్, రఘు, స్వాగత్ రాజు, శ్రీను, రాజ శేఖర్, అల్లాడి శేఖర్, లక్ష్మి నారాయణ, మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



జనగామ, ప్రజాస్ఫూర్తి : జర్నలిస్టుల హ క్కులు,వృత్తిపరమైన భద్రత,సామాజిక,ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇం డియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలు పు మేరకు తెలంగాణ యూనియన్ ఆ ఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా శాఖ ఆధ్య ర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించా రు. గాంధీ చౌరస్తా నుంచి జర్నలిస్టులు ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కో రుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఐ.జె. యు & టి. యు.డబ్ల్యూ.జె జిల్లా అధ్యక్షులు ఇరి మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి సురి గల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్నంది వెంకటస్వామి, జిల్లా కోశాధి కారి ఓరుగంటి సంతోష్ తోపాటు శ్రీ బాష్యం శేషాద్రి, కొత్తపల్లి కిరణ్, కన్న పర్శరాములు, కెమిడి ఉపేందర్, రాణా ప్రతాప్,లావు జైపాల్ రెడ్డి, యండి ఎజా జ్,వి.బాలు,యండి అంకుశ్, పర్శరామ్,జి.కిరణ్ కుమార్,నరేష్, భాస్కర్, రమే ష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

*** టీయూడబ్ల్యూజే (ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హా మీ లను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే ఐజేయు పిలుపుమేరకు శుక్రవారం నల్లగొండలోని రామగిరిలో గల గాంధీ పార్క్ లో నిరసన తెలిపి అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. అశ్వక్ అహ్మద్. చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి , ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ , ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాదరి యాదగిరి నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి , జిల్లా సంయుక్త కార్యదర్శి జిల్లా యాదయ్య, ప్రచార కార్యదర్శి.కె జగదీశ్వర చారి, డివిజన్ ఉపాధ్యక్షులు చింత యాదయ్య, తెలగమళ్ల దశరథ, జర్నలిస్టులు సోమ చంద్రశేఖర్, ఊర రమేష్, ఉయ్యాల లింగయ్య, ఎండి ఖుద్దుస్, దేవరకొండ యాదగిరి, డి సైదులు యాదవ్, చేపూరి రవి, ఎండి సయ్యద్, మేకల వెంకట్ రెడ్డి, ఎండి సలీం, టి సత్తిరెడ్డి, కట్ట సుధాకర్, చిలుముల నరేందర్, ఆర్ ఆకాష్, కే శ్రీనివాస్ గౌడ్, ఎన్ సుధాకర్, బి రామకృష్ణ, ఎన్ నాగరాజు, బోగిరి రామకృష్ణ, టి శంకర్, కె నరసింహస్వామి, వెంకట్ రెడ్డి, వినోద్ కుమార్, ఈ సందీప్, కంది సూర్యనారాయణ, వి కిరణ్, బి స్వామి, గంగాధర వెంకటేశ్వర్లు, తిరుమలేష్, చెనగోని గిరిప్రసాద్, గుడిపాటి శ్రీను, అన్నిమళ్ల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి



ప్రజాస్ఫూర్తి , ఖమ్మం జిల్లా: జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తక్షణమే మానుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి

*** టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్ర శేఖర్ లు**




చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్ర శేఖర్ లు డిమాండ్ చేశారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పాలనాధికారి చిత్ర మిశ్ర కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలోటీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్, రాష్ట్ర మాజీ ఉప అధ్యక్షులు అయిలు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గాండ్లసంపత్,ఎండి షుకూర్,సంయుక్త కార్యదర్శి దాడి సంపత్ కోశాధికారి గాజుల వెంకటేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి యూ.రవీందర్, సీనియర్ నాయకులు కే విజయందర్ రెడ్డి, అనుబంధ కమిటీ ల రాష్ట్ర నాయకులు ఈద మధుకర్, ఎన్ మహేంద్రా చారి, జిల్లా కార్య వర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, కే గంగరాజు, ఎలిగేటి శ్రీనివాస్, కే వేణు గోపాల్, బుర్ర తిరుపతి, కంకణాల రఘు, రేగుల నర్సింగం, సిరిసిల్ల అనిల్ కుమార్, బుర్ర పరుశురాం గౌడ్, బీ సదానందం ,అజ్గర్ హుస్సేన్,ఎంఎ అసద్, వి సదానందం,శంకరపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కోజు రమేష్, జిల్లా అనుబంధ కమిటీల నాయకులు జక్కుల సుమ బీ సతీష్, లతో పాటు ప్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

*** టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి డిమాండ్**



మేడ్చల్ జిల్లా,ప్రజాస్ఫూర్తి : జాతీయ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయా లని, ఆ కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త మీడియా చట్టాన్ని తీసుకొచ్చి జర్నలిస్టులు, మీడియా సంస్థల సమస్యలు పరిష్కరించాని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( ఐజేయు) పిలుపుమేరకు శుక్రవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి వెంకట్రాంరెడ్డి అధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో జర్నలిస్టులు ర్యాలీ చేపట్టి అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా టీయుడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి,స్టేట్ కౌన్సిల్ సభ్యులు టి మల్కయ్య లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులు , మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. అందుకోసం కేంద్రం మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన చట్టం రూపొందించేందుకు తగు సిఫార్సుల కోసం జాతీయ స్థాయిలో మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేయాలి కోరారు. టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరి మూడు సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు.జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల, ఆరోగ్య భద్రత కార్డుల సమస్యను వెంటనే పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కాప్రా ప్రెస్ క్లబ్,మేడిపల్లి ప్రెస్ క్లబ్,ఉప్పల్ ప్రెస్ క్లబ్, షామీర్ పేట ప్రెస్ క్లబ్,కీసర ప్రెస్ క్లబ్,ఘట్కేసర్ ప్రెస్ క్లబ్,ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్,అల్వాల్ ప్రెస్ క్లబ్ ల ప్రతినిధులు,జవహర్ నగర్, మల్కాజిగిరి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జర్నలిస్టుల నిరసనకు మద్దతు గా ర్యాలీలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) నాయకులు కే ధర్మేంద్ర, టి సత్యప్రసాద్ లు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా లో గర్జించిన జర్నలిస్టులు



ప్రజాస్ఫూర్తి:భైంసా: దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపు మేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవిందర్ ,ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్అండ్బీ గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ డే నిరసన చేపట్టి, ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల కు మద్దతుగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బిసి ఎస్సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతుగా నిరసనలో పాల్గొని వారి గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్, సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, శాంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్ ,శ్రీనివాస్, వాగ్మారే కపిల్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కూసుమంచి,ప్రజా స్ఫూర్తి: దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి హఫీజుద్దీన్, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య,చాట్ల పరుశురాం, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జైలు జీవితం నుండి బయటకు వచ్చిన గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ:జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని జీవించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఖైదీలకు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎడిజేలు వివిధ పోటీలలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా మొదటి అడిషనల్ సెషన్స్ జడ్జి కె. కవిత, అదనపు ఎస్ పి రమేష్ , జైలు సూపరింటెండెంట్ కే. ఆనందరావు, జిల్లా జైలు డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

*** సర్పంచ్ అరుణ రమేష్ నాయక్**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి. మండల పరిధిలోని గారపుం తండా గ్రామంలోసమగ్ర గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోగరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ గౌతమి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మర్రికుంటలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి:మండలంలోని మర్రికుంట గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ కరణం భద్రయ్య మరియు ఉపసర్పంచి వసుమతి కార్యదర్శి రమ్య, Gpo సైదులు మరియు వార్డు మెంబర్లు నాగేశ్వరావు ,రామినేని ఉపేందర్, కుక్కడపు కృష్ణయ్య, గోవిందు నారాయణమ్మ ,మాన్ సింగ్, వనజాత లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్డులతో ఆహార భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందుతాయని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

# లక్ష్మిపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: జాతిపిత మహాత్మా గాంధీ జ యం తి సం ద ర్భం గా శుక్రవారం లక్ష్మిపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి లక్ష్మిపురం గ్రామ సర్పంచ్ కుసుమ నర్సిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ, కలెక్టరేట్ ముట్టడి

*** సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నాయకులు**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం, కార్యదర్శి జునుముల రమేష్, సీనియర్ సభ్యుడు దుద్దుకూరి రామారావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవీన్, కార్యదర్శి నాగచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, జూలూరుపాడు తదితర ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు నిరసనలో పాల్గొన్నారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని నిరసన తెలిపి నినాదాలు చేశారు. అనంతరం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకుని, గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వినతిపత్రం అందజేశారు. బైక్ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్ మాట్లాడుతూ, సీపీఐ మాస్‌లైన్ నాయకుడు బిక్షం, జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, నాగచంద్ర, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు వందా సత్యానంద్, శంకర్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షుడు అబ్బురామ్, కార్యదర్శి నక్క శ్యామ్సన్, పినపాక నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, జూలూరుపాడు మండల కార్యదర్శి సీహెచ్ నర్సింహారావు, డివిజన్, జిల్లా కమిటీ సభ్యులు పురం శ్రీనివాస్, హరి, జాన్సన్ దేవిడ్, ఎలక్ట్రానిక్ మీడియా కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షుడు రాజేష్, శేఖర్, కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షుడు కోలా కుమార్, సహాయ కార్యదర్శి మురళి, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కదం తొక్కిన జర్నలిస్టులు



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) కార్యవర్గ సమావేశం నిర్ణయం, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధీ జయంతిని జర్నలిస్టుల డిమాండ్ల దినంగా శుక్రవారం పాటించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాలనీలో గాంధీ విగ్రహానికి యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపి, రాష్ట్రపతికి రాసిన వినతిపత్రాన్ని టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సమంతుల శ్యామ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు అందజేసి రాష్ట్రపతికి పంపించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, చిట్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఐలయ్య, పుల్ల రవీందర్, సుబ్రహ్మణ్యస్వామి, సుధాకర్, రవి, కాట్రేపుల ఐలయ్య, శీలపాక ప్రణీత్‌కుమార్, నేరెళ్ల ఓదెలు, గుర్రం తిరుపతి, కట్కూరి రాజు, జీడి సురేష్, మాసు కుమార్, మైదం మహేష్, మ్యాదరి సునీల్, గొర్రె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లాలో నిరసన



నాగర్ కర్నూల్, ప్రజాస్ఫూర్తి: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలో ఐజేయూ జాతీయ డిమాండ్లదినోత్సవం నిర్వహించారు.జర్నలిస్టుల సంక్షేమం,భద్రత,ఉద్యోగ హక్కుల పరిరక్షణతో పాటు కొత్త వేతన బోర్డు,అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా పరిశీలకులు వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి సురేష్,కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కల్లూరు రైస్ మిల్లులో అధికారుల ఆకస్మిక తనిఖీ

*** 3,720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత గుర్తింపు.. మిల్లును సీజ్ చేసిన అధికారులు**





ప్రజాస్ఫూర్తి ,భైంసా : నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ రైస్ మిల్లులో రెవెన్యూ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో ధాన్యం నిల్వల్లో భారీ వ్యత్యాసాన్ని అధికారులు గుర్తించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం సదరు రైస్ మిల్లులో 1,11,000 సంచులు (4,440 మెట్రిక్ టన్నులు) ధాన్యం నిల్వ ఉండాల్సి ఉండగా, తనిఖీల సమయంలో 18,000 సంచులు (720 మెట్రిక్ టన్నులు) మాత్రమే అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. దీంతో 93,000 సంచులు (3,720 మెట్రిక్ టన్నులు) ధాన్యం కొరత ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. నిల్వల్లో వ్యత్యాసాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు తక్షణమే రైస్ మిల్లును, అలాగే మిల్లులో ఉన్న లారీలోని ధాన్యాన్ని సీజ్ చేశారు. రైస్ మిల్లర్ అందుబాటులో లేని కారణంగా నిబంధనల ప్రకారం శనివారం పంచనామా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.వరి ధాన్యం విషయంలో అక్రమాలు, అవకతవకలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో తహసిల్దార్ కమల్ సింగ్‌తో, రెవెన్యూ శాఖకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఆప్ నేతల ఘన నివాళులు



ప్రజాస్ఫూర్తి:భైంసా: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని చైన్ గేట్ సమీపంలో గల గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ సీ.హెచ్. వినోద్ కుమార్, ట్రెజరర్ అబ్దుల్ సాధిక్, నియోజకవర్గ ఇంచార్జి మెరుగు రాజన్న, స్పోక్స్‌పర్సన్ వసంత్ రావు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## కవ్వాల్ అభయారణ్యం అటవీ డివిజన్లో "నేచర్ వాక్"



ప్రజాస్ఫూర్తి , జన్నారం: అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల జన్నారం అటవీ డివిజన్లో నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ తెలిపారు. వన్యప్రాణుల వారోత్సవంలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం రోజున ఎఫ్డిఓ రామ్మోహన్ ఆధ్వర్యంలో కవ్వాల అభయారణ్యం జన్నారం డివిజన్లో ఉదయం నేచర్ వాక్ ( ప్రకృతినడక ) ను నిర్వహించారు. ఈ ప్రకృతి నడక కవ్వాల టైగర్ రిజర్వ్ పరిధిలోని జన్నారం అటవీ డివిజన్లోని గోండుగూడ గేటు నెంబరు 1 నుండి ప్రారంభమై బైసన్ కుంట వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పాఠశాల,కళాశాల విద్యార్థులు ప్రతినిధులు,సిబ్బంది అడవిలో దాదాపు 4 కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి వెళ్లారు . ఈ సందర్భంగా కవ్వాల అభయారణ్యంలోని వన్యప్రాణులు, పక్షుల వైవిధ్యమైన జీవన విధానాన్ని, అడవుల వలన కలిగే ఉపయోగాలు, అడవులలో దొరికే ప్రశాంతమైన స్వచ్ఛమైన ప్రాణవాయువు గురించి, అటవీ ప్రాంతంలో ఉన్న వివిధ రకాల వృక్షాలు, పలు రకాల పక్షుల గురించి అడవులలో నివసించే పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, జింకలు, అడవి దున్నలు, ఎలుగుబంట్లు మొదలగు వన్యప్రాణుల గురించి, వన్యప్రాణుల దాహార్తి కొరకు అటవీ శాఖ వారు ఏర్పాటు చేసిన నీటి కుంటల గురించి వాటి ప్రాముఖ్యతను, ప్రకృతి నడకకు వచ్చిన వారందరికీ ఎఫ్ డి ఓ రామ్మోహన్ క్షుణ్ణంగా వివరించారు. అంతేకాకుండా మానవజాతి మనుగడకు అడవులు,అటవీసంపద వన్యప్రాణులు కూడా దోహదం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్నారం (ఎఫ్ ఆర్ ఓ) బాబా ఖాదర్ వాలీ, డిప్యూటీ ఆర్ఓ పి.మమత, బీట్ అధికారి రవి నాయక్ అటవీ శాఖ అధికారులు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ

*** టీ డబ్ల్యు యం ఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి**



కూసుమంచి,ప్రజా స్ఫూర్తి:కూసుమంచి మండల కేంద్రంలో ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలతో కలసి ప్రారంభిస్తున్నాం అని తెలియ చేస్తున్నాము.నిత్యం వేలాది మంది ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, గర్భిణులు బస్ స్టాండ్ లేకపోవడం, కనీసం నిల్చివడానికి కాస్త జాగా కూడా లేకపోవడంతో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. దానికి తోడు హైదరాబాద్ వెళ్ళుటకు తగిన బస్ సర్వీసులు కూడా లేకపోవడం, నడుస్తున్న బస్సులు బైపాస్ రోడ్డులో వెళ్ళుట వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా ఉదయం 4 గంటలకు మరియు 4 :30 నిమిషాల ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్ళు ఎక్స్ప్రెస్ సర్వీసుల రద్దుతో హైద్రాబాద్ లో విద్య అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు, మరియు హాస్పిటల్ కు వెళ్ళే వారు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున సత్వరమే కూసుమంచి మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టాలని, కూసుమంచి మండల కేంద్రం ద్వారా అన్ని రకాల ఎక్స్ప్రెస్ డీలక్స్ సూపర్ లక్సరీ సర్వీసులు నడపాలని, ఉదయం నడిచే ఎక్స్ప్రెస్ సర్వీసుల పునరుద్ధరణ చేయాలని,నాన్ స్టాప్ రాజధాని బస్సులు కూసుమంచి బైపాస్ రోడ్డులో ఫ్లై ఓవర్ దగ్గర స్టాప్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మరియు రద్దీ సమయంలో స్పెషల్ బస్సు సర్వీసులు పేరుతో అదనపు ఛార్జీలు రద్దు చేయాలని రేపటి నుండి సంతకాల సేకరణ చేపట్టి,పూర్తి చేసి స్థానిక మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ఆర్ టి సి చైర్మన్ నాగిరెడ్డికి సంబధిత ప్రతులు అందచేస్తాము అని తెలియ చేస్తున్నాము.

## జాతిపిత గాంధీ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం

**: జిల్లా కలెక్టర్ అంకిత్**



ప్రజాస్ఫూర్తి , భద్రాద్రి కొత్తగూడెం:జాతిపిత మహాత్మాగాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీపీఓ సునీత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ,జిల్లా పంచాయతీ అధికారి అనూష, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పీ క్యాంపు కార్యాలయంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది సైతం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, ఆర్ఐలు సుధాకర్, రవి, లాల్ బాబు, కష్టారావు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విదేశీ విద్య అధ్యయనానికై వియత్నాంకు కస్తూరి శ్రీకాంత్ ఎంపిక



ప్రజాస్ఫూర్తి , జన్నారం:జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఎస్జీటీ గా విధులు నిర్వహిస్తున్న కస్తూరి శ్రీకాంత్ విదేశీ విద్య అధ్యయనానికై వియత్నాంకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన బృందంలో చోటు దక్కించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు వినూత్నమైన పద్ధతుల్లో బోధన అందిస్తూ, సమాజ సహకారంతో పాఠశాల అభివృద్ధి చేశారు. ఈయన జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో రీసోర్సు పర్సన్ గా, జాతీయస్థాయి దీక్ష పోర్టల్లో కంటెంట్ క్రియేటరుగా కూడా ఉన్నారు. గత సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని జిల్లా విద్యాధికారి నేతృత్వంలోని కమిటీ ఆయనకు విదేశీ పర్యటనకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయనను పొనకల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, మండల విద్యాధికారి బి.రాజేందర్, కాంప్లెక్స్ హెచ్.ఎం ఎన్. విజయకుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కట్ట రాజమౌళి, అనుముల రాజన్న, ఉపాధ్యాయులు కే.రాజేశం, బి.వనిత, సుజాత తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో నాకు ఈ అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని, ఈ పర్యటనలో వియత్నాం దేశ విద్యా విధానాలను,పద్ధతులను సమగ్రంగా అధ్యయన చేసి, ఇక్కడ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా అనువయిస్తానని కస్తూరి శ్రీకాంత్ తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కుత్బుల్లాపూర్‌లో నిరసన



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి:జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూశుక్రవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యుజే ఐజేయూ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 44వ నెంబర్ జాతీయ రహదారి జీడిమెట్ల గ్రామం మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహం వద్ద తమ నిరసన తెలిపిన అనంతరం, జర్నలిస్టుల న్యాయమైన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని దేశ అత్యున్నత నాయకురాలైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్లేలా గాంధీజికి వినతి పత్రంఅందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డెబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నాగేంద్ర చారి, సలహాదారులు గుంటూరు శేఖర్, లాలయ్య, పాత్రికేయులు కలికిమూర్తి, రనదీర్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, కె రాజు యాదవ్, సంతోష్, సైదులు, గ్రంధాలు, అన్వార్, నవీన్,. ప్రవీణ్, బుస్సా రాజు యాదవ్, శంకర్, ముత్యాలు, కృష్ణ గౌడ్, రాజశేఖర్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

*** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



ప్రజాస్ఫూర్తి , మంచిర్యాల :సమాచార హక్కు చట్టం-2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి / జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో నిసా ట్రస్మాకు అనుబంధంగా ఉంటుంది

*** ఎన్ఐఎస్ఎ అధ్యక్షులు కుల్ భూషణ్ శర్మ**



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్పరిధిలోని మగ్దూంనగర్ లో గల చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ను శుక్రవారం నేషనల్ ఇండిపెండెంట్స్ స్కూల్స్అలైన్స్అధ్యక్షులు (ఎన్ఐఎస్ఎ) కుల్ భూషణ్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో ట్రస్మా నాయకులుఆయనను కలిసారు.అనంతరం తెలంగాణ రాష్ట్రంలో నిసా ట్రస్మాకు అనుబంధంగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈసందర్భంగా కుల్ భూషణ్ శర్మ ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్శివరాత్రి యాదగిరి శాలువా కప్పిఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, మేడిపల్లి మండల్ అధ్యక్షులు శ్రీనివాస్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.మదర్, మేడ్చల్ జిల్లా ధన్ సాగర్, సతీష్, అల్తాఫ్, హైదరాబాద్ జిల్లా ట్రస్మా సెక్రటరీ శివరామ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, కుత్బుల్లాపూర్ ట్రస్మా ట్రెజరర్ పవన్ కుమార్, ఎక్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఖైరతాబాద్ ఐటా ప్రెసిడెంట్ షరీఫ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సాయి,బోరబండ ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ సోహెబ్, కిషోర్, రవి పలు పాఠశాలల కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో నెలకొన్న సమస్యలపై ఎంపీ ఈటెలకు వినతి



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలోనెలకొన్న17 లక్షల పెండింగ్ కరెంట్ బిల్లు ,నీటి సమస్యను పరిష్కరించాలని శుక్రవారం ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జె కె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప అసోసియేషన్ సభ్యులు ఎంపీ ఈటెల రాజేందర్ నికలిసి వినతి పత్రం అందజేశారు. దీంతోస్పందించిన ఎంపి ఈటెల రాజేందర్ త్వరలోనే రాజీవ్ గృహకల్పలో పర్యటించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు వైకుంఠం ఏడుకొండలు రాజు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: భారత దేశరెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122 జయంతి వేడుకలను శుక్రవారం బిజెపి మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పరిష వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 283 డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్, 281 డివిజన్ బిజెపి నాయకులు లావణ్య చంద్రప్రకాష్ ముదిరాజ్, శివకుమార్, గోపాల్, లక్ష్మీ, భవాని ,సుకన్య ,లక్ష్మీ, గణేష్ తదితరులుపాల్గొని ఆయన చిత్రపటానికిపూలమాలలువేసినివాళ్ళులర్పించారు.

# ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతివేడుకలు




ప్రజాస్ఫూర్తి,సూర్యాపేట: జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ యం.డి. షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్లు అంగీరేకుల నాగార్జున,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్,కౌన్సిలర్లు గండూరి రమేష్,భూక్యా జ్యోతి,ధరావత్ విజయ, బండారు మంగమ్మ,కోడి శిరీష,నాగుల వాసు,కొణతం రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొని గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులు అర్పించారు.

# ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



వలిగొండ,ప్రజాస్ఫూర్తి :జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తినిసహదేవ్ స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మలుగ మాధవి,ముఖ్య అతిథులుగా హాజరై మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి,జిల్లా గౌరవ సలహాదారులు బోడిగే సుదర్శన్, ఉద్యమకారుల ఫోరం నాయకులు బత్తిని రవీందర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, ఐటి పాముల పుష్ప,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశ్వర్లు, ధనంజయ, మారగోని నరసింహ, కూర వెంకటేష్ , కన్నె కంటి రామాచారి, అప్పిశెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లెపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ .గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ 157 వ జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది మరియు వివి జి రామ్ జి ఉపాధి హామీ పనుల ప్రణాళిక తయారు చేయడం గురించి గ్రామ సభ నిర్వహించారు. ఇట్టి సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాజిదా బేగం , ఉపసర్పంచ్ సరికొండ లవకుశ , వార్డు మెంబర్లు రావి.హేమంత్ రెడ్డి, కనకుంట్ల పాండు,వడిచర్ల కీర్తన , పిన్నపురాళ్ల లింగమ్మ , పిన్నపురాళ్ల గంగాధర్, సందెల మహేష్, బొల్లెపల్లి లక్ష్మమ్మ , శ్రీమతి ఈర్లపల్లి అనురాధ , శ్రీ మట్ట శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ గోద శ్రీనివాస్ గౌడ్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు సందెల సుధాకర్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది వీరస్వామి గౌడ్ , పిఎసిఎస్ డైరెక్టర్ ఊదరి పాపమ్మ శంకరయ్య అదేవిధంగా గ్రామ పెద్దలు నాంపల్లి మల్లేష్ , బొల్లెపల్లి అశోక్ , గాదె జయేందర్ , ఈర్లపల్లి రాజు, పన్నీరు యాదగిరి , మహమ్మద్ ఫకీర్ , నల్లగొండ ప్రభాకర్ గ్రామ రైతులు, ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారికి పునరావాసం కల్పించి,నష్టపరిహారం ఇవ్వాలి

*** సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**



చిగురుమామిడి/ప్రజాస్ఫూర్తి:కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణలో భాగంగా ఇండ్లు,భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించి,నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.చిగురుమామిడిలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న బాధితులు రెండు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం చాడ వెంకటరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా బాధితులు చాడ వెంకటరెడ్డితో తమ గోడు వెళ్లబోసుకున్నారు.అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నాలుగు లైన్ల రోడ్డు కు వ్యతిరేకం కాదని కానీ వెడల్పు కోసం ప్రజల నివాసాలు కూల్చి వారికి ఎలాంటి న్యాయం చేయకపోవడం,నష్టపరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమని,70ఏండ్ల నుండి ఇండ్లు ఉన్నవారు,ఇటీవల నూతనంగా లక్షలాది రూపాయలు వెచ్చించి ఇండ్లు నిర్మించుకున్న వారు ఇండ్లను కూల్చడం వల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని, వారి కుటుంబాలు వీధినపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. గతంలో కొన్ని చోట్ల ప్రాజెక్టులలో భూములు కోల్పోతే భూములు,ఇండ్లు కోల్పోతే ఇండ్లు ఇచ్చినట్లుగా ఇక్కడ కూడా ఎంత ఇంటి జాగా పోతే అంత ఇంటి జాగా,కోల్పోయిన ఇంటి నిర్మాణ వ్యయం లెక్కేసి బాధితులకు నష్టపరిహారం అందించాలని అందు కోసం ఈ మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గా,సిపిఐ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి వివరిస్తామని బాధితులకు న్యాయం జరిగేవిధంగా చూస్తానని వెంకటరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,తేరాల సత్యనారాయణ,సీతారాంపూర్ మాజీసర్పంచ్ గోలీ బాపురెడ్డి,సిపిఐ నాయకులు కయ్యం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

*** ఎంపీడీవో కార్యాలయంను శుభ్రం చేసిన బిజెపి నాయకులు.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని బీజేపీ చేపట్టిన 'పీఎం సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా హుస్నాబాద్ ఎంపీడీవో కార్యాలయ పరిసరాల్లో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపు మేరకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షుడు భూక్యా సంపత్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గడ్డి, చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సంపత్‌నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సమాజహిత సేవా కార్యక్రమాల్లోనూ బీజేపీ శ్రేణులు ముందుంటాయని తెలిపారు. పీఎం సేవా సంకల్ప అభియాన్ ద్వారా సేవాభావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమలరెడ్డి, మండల ప్రభారీ తోట స్వరూప, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తోట సమ్మయ్య, నాయకులు బైరి అరుణ్, తడిసిన రమేష్‌రెడ్డి బత్తుల శ్రీనివాస్, సొల్లు రజినీకాంత్, తగరం లక్ష్మణ్, ఇటిక్యాల కుమారస్వామి పెనాల శ్రీనివాస్ నారోజు నరేష్ బోనగిరి రవీందర్, సిరికొండ రమేష్, కొలిపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని వాణిజ్య సముదాయాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్లలో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నూతన వాణిజ్య సముదాయాల ద్వారా వ్యాపారులకు మరింత సౌకర్యవంతమైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.వలిగొండ వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజుపట్టణ అధ్యక్షుడు పోలే పాక జానకి రాములుమార్కెట్ చైర్మన్ భూక్యాభీమా నాయక్,పిఎసిఎస్ చైర్మన్ గరిసే రవి, స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మార్కెట్ పిఎసిఎస్, వైస్ చైర్మన్లు, , జక్కిడి జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ నాయకులు బత్తిని లింగయ్య బద్దం సంజీవరెడ్డి ఐటి పాముల రవీంద్ర సత్తిరెడ్డిఉప సర్పంచ్ మలుగ మాధవి, వెంకటేష్ మార్కెట్ కమిటీడైరెక్టర్లు నాగేల్లి కృష్ణమూర్తి నరహరి మార్కెట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛతే సేవతో పరిశుభ్రతపై అవగాహన




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంజి రోడ్ లో మహాత్మాగాంధి విగ్రహం వద్ద స్వచ్ఛత సేవ పోస్టరు ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చైతన్యం కల్పించడమేలక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సూర్యాపేటను నిర్మించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, డిఎస్పి ప్రసన్న కుమార్ , కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, మాజి ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, గోపారపు రాజు, మంచాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖుతుబ్షా పురం గ్రామంలో

# సూక్ష్మ సాగునీటి పద్ధతిపై రైతులకు అవగాహన



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి: మర్రికుంట గ్రామంలో సీహెచ్.ఎస్.డి. సెయింట్ థెరిస్సా కాలేజ్ ఫర్ ఉమెన్ (స్వయంప్రతిపత్తి), ఏలూరుకు చెందిన విద్యార్థినులు సీహెచ్. తను శ్రీ, పి. జ్యోతి, సీహెచ్. కీర్తి, ఎస్.కె. హబీదా, టి. తేజస్వి లక్ష్మి, డి. డైనా, శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), గడ్డిపల్లి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు సూక్ష్మ సాగునీటి పద్ధతి, ముఖ్యంగా బిందు సేద్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బిందు సేద్యం ద్వారా పంట మొక్కల వేర్లకు అవసరమైన నీటిని నేరుగా, నియంత్రిత పరిమాణంలో అందించే విధానాన్ని రైతులకు వివరించారు. నీటి వనరు, మోటారు, వడపోత పరికరం, ప్రధాన పైపులు, ఉప పైపులు, పార్శ్వ పైపులు, నీటి బిందువులను విడుదల చేసే పరికరాలు, కవాటాలు వంటి ప్రధాన భాగాల పనితీరును ప్రత్యక్షంగా వివరించారు.బిందు సేద్యం ద్వారా నీటి వృథాను తగ్గించడంతో పాటు నేలలో తేమను సమానంగా నిర్వహించవచ్చని, ఆవిరి మరియు నీటి ప్రవాహం వల్ల కలిగే నష్టాలను తగ్గించవచ్చని తెలిపారు. పంట వరుసల మధ్య కలుపు మొక్కల పెరుగుదలను తగ్గించడంతో పాటు నీటితో పాటు ఎరువులను అందించే అవకాశం ఉంటుందని వివరించారు. తద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరిగి పంట పెరుగుదలకు తోడ్పడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే బిందు సేద్య వ్యవస్థలో వడపోత పరికరాన్ని క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, మూసుకుపోయిన నీటి విడుదల పరికరాలను పరిశీలించడం, పైపుల్లో నీటి లీకేజీలను గుర్తించడం, పార్శ్వ పైపులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, సరైన నీటి ఒత్తిడిని నిర్వహించడం వంటి నిర్వహణ చర్యలపై రైతులకు సూచనలు ఇచ్చారు."నీటిని ఎక్కువగా పోయడం కంటే, మొక్కకు అవసరమైన నీటిని సరైన సమయంలో,సరైన పరిమాణంలో వేర్ల దగ్గరికి అందించడమే సూక్ష్మ సాగునీటి పద్ధతి ముఖ్య ఉద్దేశం" అని విద్యార్థులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొని బిందు సేద్యం పద్ధతి మరియు దాని ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి,ప్రజాస్ఫూర్తి:జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకలెక్టరేట్ సమావేశ మందిరం లో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజి రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ నల్లా నర్సింహులు శత జయంతి వేడుకలు




జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ టైగర్, అమరజీవి కామ్రేడ్ నల్లా నర్సింహులు శత జయంతి వేడు కలను మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని బతుకమ్మ కుంట రోడ్డులో ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాల మణి శ్రీనివాస్ హాజరై నల్లా నర్సింహు లు చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌ప ర్సన్ మాట్లాడుతూ సాధారణ చేనేత కుటుంబంలో జన్మించిన నల్లా నర్సిం హులు భూమి, భుక్తి, విముక్తికోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయు డని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ నేటి తరాని కి ఆయన పోరాట చరిత్రను పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్న మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్‌రావు,సభ్యులను ఆమె అభినం దించారు. కార్యక్రమంలో జయంతి ఉ త్సవ కమిటీ చైర్మన్ దోర్నాల వెంకటేశ్వ ర్లు, నల్లా నర్సింహులు కుటుంబ సభ్యు రాలు నల్లా అరుణ,వివిధ ప్రజా సంఘా ల నాయకులు, మేధావులు, కౌన్సిలర్లు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

*** అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి**

*** జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



ప్రజాస్ఫూర్తి , జన్నారం: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో గల జవహర్ నవోదయ విద్యాలయంలో 2027-28 విద్యా సంవత్సరానికి 9వ తరగతి, 11వ తరగతులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్2027కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఎటువంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, 9వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsix_9, 11వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsxi_11 వెబ్ సైట్ల ద్వారా ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో రోటి గూడ గ్రామవాసి మృతి

ప్రజాస్ఫూర్తి , జన్నారం:జన్నారం మండలంలోని స్థానిక జింకల శరణాలయం వద్ద గురువారం రాత్రి జనగా జరిగిన రోడ్డు ప్రమాదంలో జన్నారం మండలం రోటి గూడ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందారు. జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ అందించిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని రోడ్డు గ్రామం లో నివసిస్తున్న గ్రామానికి చెందిన పురంశెట్టి నాగేష్ వయసు (58) సంవత్సరాలు, వృత్తి (ట్రైల్స్ మిషన్) అనే వ్యక్తి జన్నారం నుండి తన స్వగ్రామమైన రోటి గూడెంకు టీఎస్ 01 ఈ హెచ్ 2313 అను బజాజ్ డిస్కవర్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపుతప్పి కింద పడి నట్లుగా తెలిపారు. వైద్యం నిమిత్తం మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే తాను మృతి చెందినట్లు తెలిపారని అన్నారు .

# కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని సన్మానించిన డి.ఎస్.పి కే శివరాం రెడ్డి



ప్రజా స్ఫూర్తి, నల్గొండ: ప్రముఖ రచయిత, బాలసాహితివేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిని నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి ఘనంగా సన్మానించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించి మాట్లాడుతూ బుచ్చిరెడ్డి గత 20 సంవత్సరాలుగా సాహిత్యంలో పిల్లల కోసం కథలు, గేయాలు, వ్యాసాలు రాస్తున్నారన్నారు. అతడు రాసిన "కంప్యూటర్ పిల్లలం" అనే బాల గేయాన్ని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం తెలుగు భారతి పాఠ్యపుస్తకంలో చేర్చడం అభినందనీయమని అన్నారు. బుచ్చిరెడ్డి కనగల్ మండలంలోని చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆయన చేసిన సేవలకు ఇప్పటికే అనేక సన్మానాలు అవార్డులు పొందడం గొప్ప విషయమని కొనియాడారు

# ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక నిర్మాణమే లక్ష్యం

* **అక్టోబర్ 4న జనగామలో సుదీర్ఘ సమాలోచన చర్చ వేదిక**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక నిర్మాణమే లక్ష్యంగా తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో అక్టోబర్ 4న ఆదివారం ఉదయం 10.30 గంటలకు జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో శ్రీని వాస హోండా పైన గ్లోరీ ఫంక్షన్ హాల్‌లో "సుదీర్ఘ సమాలోచన చర్చ వేదిక" నిర్వ హించనున్నట్లు నిర్వాహకులు తెలిపా రు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని గురువారం జిల్లా కేంద్రం లో పూర్వ జేఏసీ నాయకులు, తెలంగాణ సర్వజన డెమోక్రటిక్ ఫోరం సమన్వయ కర్త కన్నా పరశురాములు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరం సమన్వయకర్త ధారావత్ ప్రేమ్‌చంద్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్ష లు ధారావత్ శంకర్ నాయక్, సీతారాం, కోటా రంగయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు




హుస్నాబాద్,ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోగాంధీ జయంతి సందర్భంగా సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు గాంధీ విగ్రహానికి సిపిఐ సినియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందే స్వామి హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగిర్ సత్య నారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతి పిత గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజులవెంకటేశ్వర్లు, ఆత్మ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి పిఏసిఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా తిరుపతి నాయక్



అక్కన్నపేట ,ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట మండలం పెద్దతండాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్‌ను బీజేపీ రాష్ట్ర గిరిజన (ఎస్టీ) మోర్చా అధికార ప్రతినిధిగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ రామచంద్రరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షుడు నేనావత్ రవినాయక్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ బాధ్యత అప్పగించేందుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు తిరుపతి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.నియామకంపై శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

: **టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు*.**

* **సమస్యల పరిష్కారం కోసం కూకట్ పల్లిలో ఆందోళన చేపట్టిన జర్నలిస్టులు**
* **మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు**









(ప్రజాస్ఫూర్తి, కూకట్ పల్లి) : ప్రభుత్వాలు మారుతున్న ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కేపీహెచ్ బి కాలనీ రోడ్డు నంబర్ 1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎంఏ.కరీమ్,ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనకు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించాలని గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత ఆందోళన కలిగిస్తుందన్నారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచు కోవడం లేదని ఆరోపించారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్ల తో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎంఏ. కరీమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు నీటిమీద రాతలు గానే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించగా తప్పడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోట్ల పరమేశ్, నవీన్ రెడ్డి, గంగరాజు, హరిబాబు, శశిధర్, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గింజుపల్లి వేణు మాధవ్, జయకుమార్, కావూరి ప్రవీణ్, సముద్రాలు కిరణ్, రాము సామల, విద్యాసాగర్ రెడ్డి, బంటు ప్రవీణ్, హరికృష్ణ, చాటమోని రాము, మారుతి సాగర్, రాజు, రాకేష్, ఆనంద్, పంతం వెంకటేష్, రాజు, శ్రావణ్, భాస్కర్, నాగేశ్వర్ రావు, అనిల్ యాదవ్, రామ్ రెడ్డి, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల గ్రామం మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి , జన్నారం:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని కవ్వాల గ్రామం మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలోని మత్స్యకారులందరూ ఐక్యంగా ఉండి, సంఘ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు : లకావత్ బన్సీ నాయక్,ఉపాధ్యక్షులు : భానోత్ అక్క,ప్రధాన కార్యదర్శి : బోడ జలపతి నాయక్ ,డైరెక్టర్‌గా బాదావత్ శ్రీనివాస్ నాయక్ ,సభ్యులుగా బోడా కొమురు నాయక్,బోడ విజయ్ కుమార్ , రాథోడ్ దివరావ్ ,లకావత్ బలి రామ్ ,లకావత్ తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు, మత్స్యకారులు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంఘ సభ్యులు మాట్లాడుతూ కవ్వాల గ్రామ మత్స్యకారులు చూపిన ఐక్యత అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మత్స్యకారులకు స్వర్ణయుగం వస్తుందని అన్నారు. గ్రామంలోని కవ్వాల చెరువును అభివృద్ధి చేసి, ఎక్కువ చేప పిల్లలు విడుదల చేసి మత్స్యకారుల ఆదాయం పెంచేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో కవ్వాల గ్రామంతో పాటు జన్నారం మండలంలోని అన్ని చెరువులకు అవసరమైన సాయం అందిస్తామని తెలిపారు.

# హుస్నాబాద్ లో ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు



హుస్నాబాద్,ప్రజాస్ఫూర్తి.:గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆయన ఆశయాలకనుగుణంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర పరిపాలన అద్భుతంగా ఉందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షా రెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.అనంతరం ఆమె కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి ,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ,మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై జీఎంకు టీపీ జేఏసీ వినతి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమస్యలను పరిష్కరించాలని టీపీ జేఏసీ నాయకులు దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవకు వినతిపత్రం అందజేశారు.జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో 4వ ప్లాట్ ఫామ్ నిర్మాణం, ఎస్కలేటర్ల పనులు పూర్తి చేయడం,కోర్టు వైపు రెండోగేటు ఏర్పాటు, 2, 3 ప్లాట్ ఫామ్ లపై షెడ్లు నిర్మించాలని కోరారు. వందేభారత్,గరీబ్ రథ్,ఢిల్లీ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని, పార్కింగ్ ఫీజుకు రసీదు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, రాష్ట్ర కోకన్వీనర్ మైసా శ్రీనివాసులు, జిల్లా కో కన్వీనర్లు ఎస్ కే జానీ,బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి, హలావత్ లింగ్యా, బట్టు చైతన్య, బోనగిరి మదు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర రథసారథి (కార్యదర్శి)గా మరోసారి పుట్ట లక్ష్మణ్ ఎన్నిక

మేడిపల్లి,ప్రజాస్ఫూర్తి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్( 90వ వార్షికోత్సవాలు హన్మకొండ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో ఘనంగా జరిగాయి. 28వ తేదీన జరిగిన భారీ విద్యార్థి ర్యాలీ దేశం మొత్తం విస్మృత చర్చ జరుగగా ,29,30 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ 90 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పోరాటాలు,విజయాలు, విద్యారంగ సమస్యలపై చర్చించారు. 30వ తేదీ న రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రెండవ సారి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ కి చెందిన పుట్ట లక్ష్మణ్ ని ఎన్నుకున్నారు.



# వీజీపీపీ కార్యక్రమాలపై అవగాహన

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఏపీఓ బాబు తెలిపారు. ఈ గ్రామసభకు అడిషనల్ డి ఆర్ డి ఓ హాజరై వి బి జి రామ్ జి, వికసిత గ్రామపంచాయతీ ప్లానింగ్ (వీజీపీపీ) కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, వివిధ శాఖల కన్వర్జెన్స్‌తో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామ ప్రజలు తమ గ్రామానికి అవసరమైన పనులపై చర్చించి, వాటిని ప్రణాళికలో చేర్చేందుకు సూచనలు అందించారు.గ్రామసభ అనంతరం గతంలో పెన్షన్లను సర్వే చేసిన అధికారుల ద్వారా సేకరించిన డేటాను ఆధారంగా చేసుకొని, పెన్షన్ లబ్ధిదారుల వివరాలను తిరిగి పరిశీలించి, పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు. లబ్ధిదారుల వివరాలు, అర్హత తదితర అంశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరమణ, ఏపీ ఓ బాబు , గ్రామ కార్యదర్శి రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్, సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జన్నారం మండలం పోసకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గాంధీ నగర్ లో గల గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలభిషేకము ,పూలమాల లు వేసి గాంధీజీ మన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జక్కు భూమేష్ సెక్రెటరీ నరేంద్ర గోపాలకృష్ణ కోశాధికారి మల్యాల కిరణ్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు కొత్తవేణుగోపాల్, గోలిచంద్రమౌళి, కొమరవెల్లిశివకుమార్, గుండసుధాకర్, బా సెట్టిమనోహర్,గాదే రవీందర్ చెన్నలచ్చన్న, కొమురవెల్లి శివరామకృష్ణ, శీల రమేష్,సూదమ్ సంతోష్ ధ్యావరశెట్టి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన మహిళా శక్తి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జనగాం పాండు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, పిఏసిఎస్ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉపసర్పంచ్,గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారతమే గాంధీజీకి నిజమైన నివాళి

* **మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :157వ గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి చైర్ పర్సన్ గూగులోతు జ్యోతి రమేష్ నాయక్,కమిషనర్ ఎం. వినోద్ కుమార్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, గాంధీజీ సత్యం, అహింస,స్వచ్ఛత సిద్ధాంతాలు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్లాస్టిక్ ను తగ్గించి,చెత్తను వేరు చేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు.గాంధీ ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీరుటి లక్ష్మీనారాయణ, బొల్లు రాజు, సాల్వాయి దిలీప్, బానోత్ పార్వతి భాస్కర్,ధూపాటి స్పందన వినయ్, నిమ్మల మాధవి శ్రీనివాస్,లక్ష్మి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధి జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యువజన సంఘం సహకారంతో గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జడ్పీ హైస్కూల్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా మహాదేవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో వున్న మరొకరి ప్రాణం కాపాడవచ్చని అన్నారు. రక్తాన్ని తయారు చేయలేమని,కేవలం ఒక వ్యక్తి నుండి స్వీకరించిన రక్తాన్ని మరొకరికి అందించగలుగుతామని కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ,కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు మాడుగుల నవీన్, సెక్రెటరీ బోనాల నాగరాజు, ట్రెజరర్ బచ్చు జగన్, ఆర్యవైశ్య నాయకులు బండారు రాజా, కర్నాటి కిషన్, వెంపటి సురేష్, తోట శ్యామ్,తప్సీ గాంధీ,చల్లా లక్ష్మీకాంత్, గోపారపు రాజు, డోగుపర్తి ప్రవీణ్, సోమ ప్రవీణ్,సుమన్ వెంకన్న, మిట్టపల్లి రమేష్, కక్కిరేణి ప్రసాద్, బిక్కుమల్ల సంతోష్, వీర్లపాటి వెంకన్న, చల్లా సత్యనారాయణ, గుడిపాటి రమేష్, పబ్బతి ప్రవీణ్ పబ్బతి వేణుమాధవ్, దేవరశెట్టి నాగరాజు, బ్రాహ్మణపల్లి సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, బొల్లం సురేష్ , లకుమారపు పద్మజ, బెలిదె లక్ష్మి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లంపేటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మేడ్చల్ ,(ప్రజాస్ఫూర్తి):మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ లావుడియా శ్రీదేవి రమేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు అందజేశారు. కార్మికుల సేవలను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా స్వీపర్లకు చీరల పంపిణీ



ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ : గాంధీ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వీపర్లకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ రీజనల్ సంఘం అధ్యక్షులు కొర్ర లింగా నాయక్ పదవీ విరమణ సందర్భంగా 12 మంది స్వీపర్లకు చీరలను పంపిణీ చేశారు.గిరిజన సేవా సంఘం అధ్యక్షులు ఆంగోత్ ప్రవీణ్ కుమార్, రీజనల్ సెక్రెటరీ డీజే రావు చేతుల మీదుగా స్వీపర్లకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలింగా నాయక్ తన ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతి జీవితాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలమణి, ఆర్టీసీ సిబ్బంది, సంఘం నాయకులు, స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఇచ్చిన అమరుడికి దక్కని గుర్తింపు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన గూడూరు మండలం బోలెపల్లికి చెందిన అమరవీరుడు జనగం వెంకన్న కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉద్యమ సమయంలో డప్పు కళాకారుడిగా గజ్జె కట్టి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన వెంకన్న, తెలంగాణ కోసం అమరుడయ్యారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి ఏళ్లు గడిచినా తమకు ప్రభుత్వ సాయం అందలేదన్నారు. జనగం వెంకన్న భార్యకు ఆర్థిక సాయం,కుమారుడు జనగం విజయ్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరుతూ డప్పు కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు కాసోజి వెంకటచారి, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య,విజయ్ తదితరులు కేకే కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## చర్లపల్లి డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటన




ప్రజాస్ఫూర్తి, కాప్రా: చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టా హోమ్స్, ఈసీ నగర్, శుభోదయ నగర్ కాలనీల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మోడీ విస్టా హోమ్స్‌లో కనెక్టింగ్ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఈసీ నగర్‌లో జరుగుతున్న రోడ్లు, స్టామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించారు. వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని, రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.శుభోదయ నగర్ కాలనీలో స్థానికులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యానికి సంబంధించిన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.చర్లపల్లి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

భూపాలపల్లి: (ప్రజాస్ఫూర్తి )!జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో గల గాంధీ విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, టీపీసీసీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు

* **వంద శాతం కనెక్షన్ల సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ హరిత**



ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్ఫూర్తి:హర్ ఘర్ జల్ -జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ కె. హరిత అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గోవింద్‌పూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో వంద శాతం మంచినీటి కనెక్షన్లు సాధించడంపై గ్రామస్థులను అభినందించారు.మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. గోవింద్‌పూర్‌లో వంద శాతం మంచినీటి కనెక్షన్లు సాధించడం గ్రామస్థుల సహకారం, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సాధ్యమైందన్నారు. ప్రతి ఇంటికీ అందుబాటులోకి వచ్చిన కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవడంతోపాటు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు.నీటి సంరక్షణ, పరిశుభ్రతపై చిన్నారులు తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు.గ్రామంలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అందుబాటులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యు.వి.రాజ్ మర్మట్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## సేవా కార్యక్రమాలకు గణేష్ మండపాలు వేదికలు కావాలి

* **సర్పంచ్ ,ఉప సర్పంచ్**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతము ఆరో వార్డు నందు శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వీధి వాసులు , స్థానిక యూత్ , కమిటీ సభ్యులు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని విద్యానగర్ కాలనీ సర్పంచ్ భూక్య శాంతిశ్రీ , ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ పూజ్యుడైన వినాయకుని కృప అందరిపై ఉండాలని వారు ఆకాంక్షిస్తూ , వినాయక మండపాలు సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయని , చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరిని ఒకే వేదిక పైకి తీసుకురావడం ఉత్సవాల ప్రత్యేకత అని , యువత స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వారు ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక , సీనియర్ వార్డ్ నెంబర్ వాడపల్లి జకరయ్య తో పాటు వివిధ వార్డ్ మెంబర్స్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు పితాని రమణ , స్థానిక యువతి, యువకులు , శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



జనగామ,ప్రజాస్ఫూర్తి : మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా స్థానిక మహాత్మాగాంధీ ఘాట్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీసీసీ కార్యా లయంలో మహాత్మా గాంధీ, లాల్ బహా దూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి, వైటిడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల సుధాకర్, డీసీసీ ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్‌రెడ్డి,నూకల బాల్‌రెడ్డి, డాక్టర్ రాజమౌళి, వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్ని తన కూతురు ఎదుగుదలను చూసి గర్విస్తున్న తండ్రి నర్సింహా

* **ఎంబిబిఎస్ లో ఫ్రీ సీట్ కైవసం చేసుకున్న ఈదులపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కుంటోళ్ల చరణి**
* **అభినందించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



ప్రజాస్ఫూర్తి ,షాద్‌నగర్ : పిల్లలు తల్లిదండ్రులు గర్వించదగ్గ స్థాయిలో ఉన్నప్పుడు వారి యొక్క ఆనందం అంతో ఇంతో చెప్పడానికి రాదు. వివరాల్లోకి వెళ్తే ఈదులపల్లి గ్రామానికి చెందిన కుంటోళ్ల చరణి ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ ను సాధించి నల్గొండలో చదువుకోవడానికి వెళ్తున్న సందర్భంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా శాలువాతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పిల్లలు ఉన్నతమైన స్థాయికి ఎదిగినప్పుడే తన తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని వారు పేరు ప్రఖ్యాతులు గడించినప్పుడు ఆనందం చాలా వెలకట్టలేనిదని మంచిగా చదువుకొని ఊరు ప్రాంతానికి ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్వారి శ్రావణ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లిమండలం కొండాయి గూడెం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి అధ్యక్షతన ఘనంగా. నిర్వహించారు. తదనంతరం గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నరేష్ ఉప సర్పంచ్ శిరీష మోహన్ రెడ్డి వార్డ్ మెంబర్లు అంబటి మోహన్ రెడ్డి మాతంగి ప్రశాంత్ మాతంగి కోటేశ్వరి కందుల నాగిరెడ్డి పుట్టపర్తిని రాము కేతేరెడ్డి చెన్నారెడ్డి దొంగర సునీత శోభన్ బాబు. మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నే దామోదర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ కుందూరు వీరారెడ్డి వివో రాజేశ్వరి అంగన్వాడీ టీచర్ అనిత కర్నే నాగిరెడ్డి బుడం వీరయ్య కందుల సత్యనారాయణ రెడ్డి బూసిపల్లి కోటిరెడ్డి గ్రామ ప్రజలు మరియు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, కాప్రా: చర్లపల్లి-కుషాయిగూడ ఉమ్మడి డివిజన్ పరిధిలోని చక్రిపురం చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, బొడిగ ప్రభు గౌడ్, కౌకుంట్ల ప్రకాష్‌రెడ్డి, కాసుల పోచయ్య గౌడ్, పాండాలు శివకుమార్ గౌడ్, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆనంద్‌రాజ్ గౌడ్, మల్లేష్, లక్ష్మయ్య, గోపాల్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 29వ ఆవిర్భావ వేడుకలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 29వ ఆవిర్భావ వేడుకలు మహబూబాబాద్ లో ఘనంగా జరిగాయి.జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ,కుల వివక్ష, అంటరానితనం దళితులను శతాబ్దాలుగా వెంటాడుతోందని అన్నారు.దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా,కులం పేరుతో వివక్ష కొనసాగుతోందని, పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా వివక్ష రూపాలు మారుతున్నాయని పేర్కొన్నారు.1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం,కుల నిర్మూలన లక్ష్యాలతో ఏర్పడిన కెవిపిఎస్, 28 ఏళ్ల పోరాటం పూర్తి చేసుకుని 29వ వసంతంలోకి అడుగుపెట్టిందని తెలిపారు.కెవిపిఎస్ కేవలం ఆందోళనలకే పరిమితం కాకుండా, పూలే,అంబేద్కర్ జయంతుల సందర్భంగా చైతన్య యాత్రలు, సదస్సులు నిర్వహిస్తోందని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాదుల శ్రీనివాస్, పిల్లి సుధాకర్,నీరుడి సామెల్,గునిగంటి రాజన్న,సమ్మెట రాజమౌళి,బానోతు వెంకన్న,మందుల మహేందర్,చేపూరి గణేష్,ఎస్కే ఖాదర్ బాబా,తేలూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టైటిల్ మారిస్తే మంచిదేమో

ప్యారడైజ్, డోరతీ సక్సెస్‌ల తర్వాత మరో వెరైటీ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది కీర్తి సురేష్. తమిళంలో సత్యవాన్ సావిత్రి పేరుతో ఓ సినిమా చేసింది. కోర్ట్ రూమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీని నవంబర్ 20న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ శుక్రవారం ప్రకటించారు. ఈ సినిమా తెలుగు వెర్షన్ టైటిల్‌పై మాత్రం విమర్శలు వ్యక్తమవుతోన్నాయి. సత్య వాన్ సావిత్రి అంటే అర్థం తమిళ ఆడియెన్స్‌కు తెలుస్తుంది. కానీ తెలుగు ఆడియెన్స్ ఈ టైటిల్‌కు ఎలా కనెక్ట్ అవుతారని విమర్శలు గుప్పిస్తున్నారు. తెలుగు టైటిల్ ఛేంజ్ చేయడం మంచిదంటూ కామెంట్లు పెడుతోన్నారు. కాగా ఈ మూవీకి ప్రవీణ్ కే విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు.



# తీవ్రంగా గాయపడిన నుష్రత్

విహారయాత్ర కోసం విదేశాలకు వెళ్లిన బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ బరుచా ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఆమె వెన్నుముక ఫ్రాక్చర్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం బాలీవుడ్‌లో నాలుగు సినిమాలు చేస్తోంది నుష్రత్. ఈ బిజీ షెడ్యూల్స్‌కు బ్రేక్ ఇచ్చిన ఈ బ్యూటీ ఇటీవలే వెకేషన్ కోసం ఇండోనేషియాలోని బాలి వెళ్లింది. అక్కడ జరిగిన ఓ ప్రమాదంలో నుష్రత్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెన్నుముక ఫ్రాక్చర్ అయినట్లు ఆమె టీమ్ ప్రకటించింది. మరికొన్ని చోట్ల ఆమెకు గాయాలైనట్లు సమాచారం. ప్రస్తుతం బాలిలోనే ఓ హాస్పిటల్‌లో ఆమెకు ట్రీట్‌మెంట్ జరుగుతోంది. దీనిపై ఆమె టీమ్ క్లారిటీ ఇచ్చింది. "నుష్రత్ ఆరోగ్యమే మాకు ముఖ్యం. అవసరమైన వైద్య సహాయం అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. గాయం తీవ్రత ఎక్కువ ఉండటం.. సర్జరీ కారణంగా నుష్రత్‌కు కొద్ది రోజులు విశ్రాంతి అవసరమవుతుంది. ఈ ప్రమాదం కారణంగా కొద్ది వారాలు ఆమె సినిమాలకు దూరంగా ఉండబోతుంది" అంటూ ప్రకటించారు.



# నాగచైతన్యకు జోడీగా

వృషకర్మ తర్వాత అక్కినేని హీరో నాగచైతన్య టైమ్ ట్రావెల్ లవ్‌స్టోరీతో నెక్ట్స్ సినిమా చేయబోతున్నాడు. బెదురులంక ఫేమ్ క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా నటించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్‌తో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తోంది ఈ అమ్మడు. ఈ మూవీతోనే టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టబోతుంది. తొలి సినిమా రిలీజ్ కాకముందే ఈ బంపరాఫర్ అందుకుంది. సాత్విక కంటే ముందు రుక్మిణి వసంత్‌ను అనుకున్నప్పటికీ వరుస డిజాస్టర్ల ఎఫెక్ట్‌తో ఆమెను పక్కనపెట్టారు. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకుంది. నవంబర్‌లో వృషకర్మ థియేటర్లలోకి రానున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# డైరెక్టర్‌గా శృతి హాసన్ ?

విశ్వనటుడు కమల్ హాసన్ తనయ శృతి హాసన్ త్వరలోనే మెగాఫోన్ పట్టబోతున్నట్లు ప్రచారం. లేడీ ఓరియెంటెడ్ థ్రిల్లర్ మూవీని తెరకెక్కించబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. యంగ్ హీరోయిన్ల దూకుడుతో శృతి హాసన్‌కు అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. 2023లో రిలీజైన ప్రభాస్ సలార్ తర్వాత హీరోయిన్‌గా ఒక్క సినిమా కూడా చేయలేదు. గత ఏడాది కాలంగా థ్రిల్లర్ కథతో శృతి హాసన్ ఓ స్క్రిప్ట్‌ను సిద్ధం చేస్తోన్నట్లు తెలిసింది. లేడీ ఓరియెంటెడ్ జానర్‌లో వెరైటీ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న ఈ సినిమాకు శృతి హాసన్ స్వయంగా దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఇందులో హీరోయిన్‌గా కోలీవుడ్ టాప్ స్టార్ నటించనున్నట్లు చెబుతోన్నారు. కేవలం డైరెక్షన్‌పై మాత్రమే ఫోకస్ పెట్టాలని ఈ సినిమాలో నటించకూడదని శృతి హాసన్ నిర్ణయించుకున్నట్లు చెబుతోన్నారు. లిమిటెడ్ బడ్జెట్‌లో ప్రయోగాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాకు డైరెక్టర్‌గానే కాకుండా మ్యూజిక్ కూడా కమల్ తనయ అందించబోతున్నట్లు సమాచారం. కూతురు సినిమాకు తండ్రి కమల్‌హాసన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించనున్నట్లు వార్తలొస్తున్నాయి.

# తెలుగు వెర్షన్‌లోకి హనుమాన్ అంశ్



బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ మైథాలజీ మూవీ హనుమాన్ అంశ్ తెలుగులోకి వచ్చేస్తోంది. ఈనెల 9న తెలుగు వెర్షన్ థియేటర్లలోకి రాబోతున్నట్లు మేకర్స్ శుక్రవారం ప్రకటించారు. త్రివిక్రమ్ ఆదర్శ కుటుంబం సినిమాకు పోటీగా హనుమాన్ అంశ్ రిలీజ్ కానుండటం ఆసక్తికరంగా మారింది. స్టార్స్ ఎవరూ లేకుండానే కేవలం రెండు కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మైథాలజీ మూవీ ఏకంగా 400 కోట్ల వసూళ్లను దక్కించుకుంది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం ఆధారంగా రూపొందిన ఈ మూవీలో శోభినవ్ సత్య టైటిల్ పాత్రలో కనిపించారు. చందన్ కే ఆనంద్, పూర్ణిమ తివారీ, అనిల్ రస్తోగి కీలక పాత్రల్లో అలరించారు. ఈ మూవీకి విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించారు.

## ఈ వారం ఓటీటీలో రిలీజైన సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇవే

| | |
|---|---|
| **నెట్‌ఫ్లిక్స్ :** | రొమాంచకం (తెలుగు)<br>లవ్ వెబ్ సిరీస్ (తమిళ్)<br>ఓ మై డాగ్ (హిందీ)<br>డూయింగ్ లైఫ్ (ఇంగ్లీష్)<br>డెమాన్ స్లేయర్ (జపనీస్) |
| **అమెజాన్ ప్రైమ్ వీడియో:** | సర్దార్ 2 (తమిళ్)<br>మహేంద్రగిరి వారాహి (తెలుగు) |
| **జీ 5 ఓటీటీ:** | పూజా మేరీ జాన్ (హిందీ)<br>మదర్ ప్రామిస్ (కన్నడ)<br>మడగాస్కర్ (ఇంగ్లీష్)<br>పంథడిక్కమ్ వెబ్‌సిరీస్ (మలయాళం) |
| **ఆహా ఓటీటీ:** | ధూళ్‌పేట్ (తెలుగు) |
| **జియో హాట్ స్టార్:** | బాంబే స్టోరీస్ (హిందీ)<br>మెయిన్ లడేగా (హిందీ)<br>బెత్లెహం కుడుంబయూనిట్ (మలయాళం)<br>వార్ (ఇంగ్లీష్) |

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.